చర్చీలకు క్రిస్మస్ కాంతులు

తాండూరు పట్టణంలోని చర్చి

మర్పల్లి : కొంషట్‌పల్లిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

తాండూరు, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని చర్చీలు ముస్తాబయ్యాయి. తాండూరులోని సెంట్రల్ మెథడిస్ట్ చర్చితో పాటు శివాజీచౌక్, ఇంద్రానగర్‌లోని హెబ్రోన్‌చర్చి, సెయింట్ మార్క్స్ చర్చి, సాయిపూరు కింగంసాలెం చర్చి, రాజీవ్‌గృహకల్పలోని నజరేతు చర్చిలో శనివారం సెమి క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు వైభవంగా జరుపుకొన్నారు.

బొంరాస్‌పేట: క్రిస్మస్ పండుగకు మండలంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. మెట్లకుంట, బొంరాస్‌పేట, తుంకిమెట్ల, రేగడిమైలారం, కొత్తూరు తదితర గ్రామాల్లో ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో, నక్షత్రాలతో, రంగు రంగుల కాగితాలు, బెలూన్లతో అందంగా అలంకరించారు. ఇండ్లపైన నక్షత్రాలను వాటిలో విద్యుత్ దీపాలను ఉంచారు. క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. మండలంలోని బొంరాస్‌పేట, మెట్లకుంట, తుంకిమెట్ల గ్రామాల్లో ఆదివారం క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేసిన దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెట్లకుంట సర్పంచ్ నారాయణ, తుంకిమెట్ల ఎంపీటీసీ తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, బీఆర్ఎస్ నాయకుడు మల్లేశ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సింహులు నాయుడు, రాజేష్‌రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

మర్పల్లి: మండలంలోని కొంషట్‌పల్లి గ్రామంలో క్రిస్మస్ వేడుకల్లో, మొగిలిగుండ్ల, కల్‌ఖోడా గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా మర్పల్లి, బంట్వారం మండలాల్లోని గ్రామాల్లో క్రైస్తవులు చర్చిలను అందంగా ముస్తాబు చేశారు.

బొంరాస్‌పేట: మెట్లకుంటలో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, నాయకులు

వికారాబాద్: విద్యుత్ దీపాలతో మెథడిస్ట్ చర్చి

వైభవంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

వికారాబాద్, డిసెంబర్ 24 : వికారాబాద్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం గురుస్వామి జగదీశ్వర్ ఆధ్వర్యంలో మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వారి వెంట వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారమేశ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం

మధుసూదన్, కిరణ్‌కుమార్

పరిగి, డిసెంబర్ 24: పరిగి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా పాలిశెట్టి మధు సూదన్, ప్రధాన కార్యదర్శి వేముల కిరణ్‌కు మార్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఆర్యవైశ్య సంఘం సమావేశంలో వారిని సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని సంఘం తరపున సన్మానించారు.

నేటి నుంచి దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు

పెద్దేముల్, డిసెంబర్ 24 : మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ శివారులో వెలసిన దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమ, మంగళ వారాల్లో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు శివశంకర్ మహరాజ్, మల్లిఖార్జున్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం భజన, రాత్రికి జాగరణ ఉంటుందని, మంగళవారం ఉదయం స్వామి వారికి అభిషేకం, హోమం, డోలారోహణ ఉంటుందని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దేముల్, డిసెంబర్ 24 : మండల కేంద్రానికి చెందిన తలారి సంతోషమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, పెద్దేముల్ సొసైటీ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ఐదువేల ఆర్థిక సాయాన్ని విష్ణు అన్న యువసేన సభ్యుల ద్వారా మృతు రాలి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు పర్యాద రవికిరణ్, ఎం.రాములు,అనిల్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

దోమ, డిశంబర్ 24: మండల కేంద్రంలోని హనుమాన్ కూడలిలో ఆదివారం వాహనదారులకు హెడ్ కానిస్టేబుల్ ప్రవీన్‌కుమార్ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. బైక్‌లు నడిపే వారు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు తప్పనిసరిగా సీటుబెల్టు వేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం నేరమని అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమ న్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే 100కు డయల్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాస్, పెంటయ్య పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి

దౌల్తాబాద్, డిసెంబర్ 24: రైతులకు బ్యాంక్‌ల్లో ఉన్న అప్పులను మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని దౌల్తాబాద్ జడ్పీటీసీ మహిపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులకు, రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

హామీలు అమలు చేయాలి

మోమిన్‌పేట, డిసెంబర్ 24: కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్యబ్రహ్మం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల మంది ముదిరాజ్‌లు ఉన్నారని గుర్తుచేశారు. రిజర్వేషన్ల అమలులో న్యాయం చేయాలన్నా రు. అలాగే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో శివ, నర్సింహా, గంజి ఉదయ్, ప్రేమలత, సాయి కిరణ్, భాను, గౌతమ్ ముదిరాజులు ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

దోమ,డిసెంబర్ 24 ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన రైతు కాకి బిచ్చయ్య తన పొలంలో పశువుల మేత కోసం నిల్వ ఉంచిన గడ్డివాములు ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలి బూడిద అయ్యాయి.

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 24:ఇటీవల హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదిముర్మును స్ఫూర్తిజ్యోతి ఫౌండేషన్ అంధ విద్యాలయం చైర్మన్ వందనం రాజు, సెక్రటరీ జ్యోతి, అడ్వైజర్ కేవీ శ్రీధర్, సభ్యులు రమేశ్, డాక్టర్ లక్ష్మి కలిశారు. అంధ విద్యార్థులు రచించిన ద్రౌపది ముర్ముకు సంబంధించిన బయోగ్రఫీని బహూకరించారు.

బొంరాస్‌పేట, డిసెంబర్24 : దుద్యాల మండల విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గాన్ని విశ్వకర్మ రాష్ట్ర ఇన్‌చార్జి మాదారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హకీంపేట గ్రామానికి చెందిన కమ్మరి కాళప్పచారి, ఉపాధ్యక్షుడిగా అశోక్ ప్రసాద్, ప్రధాన కార్య దర్శిగా కమ్మరి వెంకటాచారిని ఎన్నుకున్నారు. కార్యక్ర మంలో నియోజక వర్గ అధ్యక్షుడు వడ్ల బ్రహ్మయ్యచారి, రాఘవేంద్రచారి, రాజేశ్‌చారి పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఆమనగల్లు, డిసెంబర్ 24: పట్టణంలోని విద్యానగర్ కాలనీ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం విద్యానగర్ కాలనీ వెల్ఫే ర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ పండగ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ కాలనీ అధ్యక్షుడు పాషా మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, సింగల్ విండో వైస్ చైర్మన్ సత్యం, కౌన్సిలర్ సోని, కాలనీ ఉపాధ్యక్షుడు వర్కాల శేఖర్, నాయకులు పాపిశెట్టి రాము, తెల్లమల్ల జగన్, వస్పుల మానయ్య, వస్పుల శ్రీశైలం, కృష్ణానాయక్, మెకానిక్ బాబా, శ్రీధర్, అలీం, శ్రీకాంత్, చోటు, నాజర్, కాలనీ ప్రధాన కార్యదర్శి జంగయ్య, కోశాధికారి సుదర్శన్,అల్లాజీ గౌడ్, పాండు, పత్యనాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, పర్వతాలు, ఆరీఫ్, రమేష్, రాఘవ, మాల్య నాయక్, తావుర్య నాయక్, రాములు, సురేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపికైన యువకుడికి సన్మానం

నర్సింహులును సన్మానిస్తున్న గ్రామస్తులు

బొంరాస్‌పేట, డిసెంబర్ 24 : జాతీయ త్రోబాల్ పోటీలకు ఎంపికైన బొంరాస్‌పేట గ్రామానికి చెందిన నాగ్గేరి నర్సింహులును ఆదివారం ఉప సర్పంచ్ అంజిలయ్య, గ్రామస్తులు నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డి, వీరేశం, ఉమాపతి, కిష్టప్ప, నరేందర్ తదితరులు శాలువాతో సత్కరించారు. జార్ఖండ్‌లో ఈ నెల 27 నుంచి 29 వరకు జరిగే జాతీయ త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు అర్హులను ఎంపిక చేయడానికి రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తీగల కృష్ణారెడ్డి కళాశాలలో ఇటీవల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో నర్సింహులు జార్ఖండ్‌లో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.